# మినీ కథ

# చవటబ్బాయ్

ఎన్నో విచిత్రమైన కేసులలో, క్లిష్టమైన వాటి పరిష్కారాలతో అలసిపోయిన, డిటెక్టివ్ ఏకదంతం విశ్రాంతిగా బిర్లా ప్లానిటోరియం వద్ద కూచుని, నగర అందాల్ని తిలకిస్తున్నాడు. ఆ విధంగా అతను తిలకిస్తుండగా, అతని తల ఎందుకో కుడి వైపు తిరిగి, ఎదురుగా వున్న ఒక గువ్వల జంట మీద పడింది.

ఆ గువ్వలు రెండు, గుసగుస లాడుకుంటున్నాయి. కిల కిల నవ్వుకుంటున్నాయి, ఎట్సెట్రా, ఎట్సెట్రా!

గువ్వలంటే ఇక్కడ రెక్కలున్న గువ్వలు కాదు సుమండీ, రెక్కలొచ్చిన గువ్వలు–సంపత్, సాగరికలు.

అరె, నేనింతసేపు గమనించనే లేదు అనుకున్నాడు ఏకదంతం.

సంపత్, సారిక నడుముచుట్టూ చేయి వేసి దగ్గరికి లాక్కున్నాడు. సాగరిక అతని కళ్ళల్లోకి చూస్తూ అతని గుండెల మీద జుట్టుని వేళ్ళతో రాస్తూ ఏదో అంటోంది.

ఏకదంతం ఇబ్బందిగా తల ప్రక్కకి తిప్పి, ఆలోచించాడు. వీళ్ళెవరో గొప్ప ప్రేమికుల్లా ఉన్నారు. నేను ఇంతవరకు హత్యలు, దోపిడీలు, ఆస్తులు వగైరా కేసులలో పరిశోధన చేశాను కాని ప్రేమ వ్యవహారాలలో ఇంతవరకూ పరిశోధించలేదు. వీళ్ళ వ్యవహారం పరిశోధించి, వీళ్ళకేమైనా అడ్డంకులు ఉంటే తొలగించి వీళ్ళలైను క్లియర్ చేస్తాను– అని అనుకున్నదే తడవుగా, పాకెట్ డైరీ తీసి ఇలా వ్రాసుకున్నాడు (అలవాటు ప్రకారం)

1] ప్రేమలో పడ్డవారికి, వెనక, ముందు, పైనా, ప్రక్క అన్న ఆలోచన ఉండదు. వారి ధ్యాసే వారిది.

మళ్ళీ తల వారివైపు తిప్పాడు. వారిద్దరూ అప్పుడే లేచి మెట్లు దిగుతున్నారు. అరె వీళ్ళు వెళ్ళిపోతున్నారే, అనుకునే సరికే వాళ్ళిద్దరూ కార్ దగ్గర ఉన్నారు. తనుకూడా పరుగున వెళ్ళి, తన ఇండ్-సుజుకి స్టార్ట్ చేసి వారిని ఫాలో అయ్యాడు.

అప్పటికే కారు చాలా దూరం వెళ్ళింది. ఆ కారు ఒక హోటల్ వద్ద ఆగి ఉంది. అతనికి పరిస్థితి అర్థమయింది. వెంటనే అలవాటు ప్రకారం పాకెట్ డైరీ తీసి.

2] ప్రేమికులు, మామూలు మనుష్యుల ఊహకందని వేగంతో విహరిస్తూ ఉంటారు.

3] అంతా అయిపోయింది! ఇంక వీరి వివాహం జరిపించాలి.

* * *

మర్నాడు పొద్దున్న అదే హోటల్ వద్దకి వెళ్ళిన సమయానికి, వారి కారు వెళ్ళిపోయింది. ఆ కారు నంబర్ గుర్తు పెట్టుకున్నాడు.

* * *

కారు నంబర్ ద్వారా సంపత్ ఇల్లు తెలుసుకున్న ఏకదంతం అతని ఇంటివద్దకి వెళ్ళాడు పరిస్థితులు తెలుసుకుందామని. సంపత్ కారులో డ్రైవ్‌కి వెళ్తున్నాడు అతని స్నేహితులతో సహా. ఒక్క క్షణం ఆలోచించి ఫాలో అయ్యాడు.

ఖరీదైన కాంటే హోటల్లో ఒక టేబిల్ వద్ద కూచుని మెల్లిగా బీర్ సిప్ చేస్తూ ఓర కంట సంపత్‌ని చూస్తూ అతని మాటలు వినటానికి ప్రయత్నిస్తున్నాడు. సంపత్ అతని స్నేహితులు అప్పటికే బాగా తాగి ఉన్నారు.


"నిన్న ఒక బ్యూటీని చూసానురా, దాని అడ్రస్ కూడా తెలుసుకున్నాను, దాన్ని పట్టు పట్టకపోతే వేస్ట్" అంటున్నాడు సంపత్.

"అదేవిట్రా, అప్పుడే సాగరిక..."

"అయిపోయింది బ్రదర్ దాని స్నేహం. దాని ముఖం చూస్తేనే విసుగెత్తుతోంది ఇప్పుడు. వెరైటీ కావాలి బ్రదర్, మనకి వెరైటీ కావాలి."

నిర్ఘాంతపోయి, తేరుకున్నాక అలవాటు ప్రకారం పాకెట్ డైరీతీసి ఇలా వ్రాసుకున్నాడు ఏకదంతం.

4] ప్రేమలో కూడా మోసాలు ఉంటాయి. ఈవిషయం ఎలాగైనా సారికకి తెలియజేసి ఆమెని కాపాడాలి అను



# మినీ కథ

కున్నాడు.

* * *

డిటెక్టివ్ తలుచుకుంటే, అడ్రస్ కనుక్కోవటం ఒక లెక్కా?

సారికే తలుపు తీసింది.

"నేనో ముఖ్యమైన పనిమీద వచ్చాను. మీతో అయిదు నిమిషాలు మాట్లాడాలి లోపలికి రావచ్చా?"

"రండి" ఆహ్వానించింది సారిక.

"మీరు గుండె నిబ్బరంగా ఉండాలి. నే చెప్పే విషయం విని షాక్ తినద్దు."

సారిక ఆశ్చర్యపడి, 'ఏవిటో చెప్పండి' అంది.

"మీకు సంపత్ తెలుసనుకుంటాను. అయినా తెలియక పోవటమేమిటి మీలవర్ కదా?" అన్నాడు ఆమె కళ్ళలోకి సూటిగా చూస్తూ.

"అఫ్ కోర్స్! అతనికి ఏమైందిప్పుడు?" అడిగింది.

"అతను... అతను... మిమ్మల్ని మోసం చేస్తున్నాడు. అతనికి మీ మీద ప్రేమ లేదిపుడు. అతని కన్ను మరో స్త్రీ మీద పడింది."

అంతే!

ఒక్క క్షణం ఏం జరిగిందో అర్థం కాలేదు ఏకదంతానికి స్థాణువులా నిలబడి పోయాడు.

అసలామె అంత ఫాస్ట్‌గా రియాక్ట్ అవుతుందన్నది కూడా అతని ఊహ కందని విషయం!

గట్టిగా ముద్దు పెట్టుకున్న సారిక, తర్వాత అతని కుడిచేయి అందుకుని ఊపేస్తూ, "మీరెవరో నాకు గొప్ప సంతోష వార్త చెప్పారు. నేనింకా వాణ్ని ఎలా వదిలించుకోవాలా, పెళ్ళంటూ, గోల చేస్తాడేమో అని భయపడుతున్నా" అంది.

అయోమయంగానే బయట పడ్డాడు ఏకదంతం. మరి అలవాటు ప్రకారం పాకెట్ డైరీ తీసాడు.

5] ప్రేమ మోసాలే కాదు, ప్రేమ నాటకాలుకూడా ఉంటాయి.

6] ప్రేమ, ప్రేమ కాదు.

7] అవిడ చేసిన ప్రక్రియ ఏదో బాగుంది.

8] అన్నట్టు నాకు పెళ్ళికాలేదునయమే డైరీ జేబులో పెట్టుకుని, 'మారేజ్ లింక్స్' ఆఫీస్‌వైపు నడిచాడు-నేనో వధువుని అని తెట్టుకుంటూ!



# బేరం

"రాత్రి కెంత?" సిగ్గుపడ్డాడు.

అతనికిలాంటివి క్రొత్తనిపించింది. అతని ప్రవర్తనను బట్టి ఆమెకు.

ఆమె! ఓ ప్రాస్టిట్యూట్! చెప్పుకోతగ్గ అందం వుంది!

"మూడు వందలు!"

"ఏటీ? సిల్ల పెంకులా?" ఆశ్చర్యం!

"కాదు రూపాయలు."

"బత్తదొడ్డిత్తే యాడాది పొడుగుతా పడి వుంటాది మావూళ్ళో రంగసాని రంగమ్మ!" అమాయకం!

వేషం, భాష, అతనో పల్లెటూరి బాపతని గ్రహించింది!

"ఇక్కడా ఉన్నారు. పదీ, పరకకి పక్కలు పరిచేవాళ్ళు."

"ఎక్కడా?" ఆత్రం!

"దేనికి? వెళతారా?" విస్మయం!

"చవకంటున్నావుగా!"

"వెళ్ళండి! వెళ్ళేటప్పుడు ఓ మంచి డాక్టరుని చూసుకుని మరీ వెళ్ళండి!"

"ఆ(.....!"

"ఊ(....!"

రెండు నిముషాలు ఆగి "సరే! రొండొందలు జేస్కో!"

"రెండొందలకి రోజి ప్రాసరి ముక్కలు రెండు రావటంలేదీ రోజుల్లో!"

"....పోలీసుల బెడదుండదుగా!" భయం!

అలాంటిదేమీ లేదు!" భయం గమనించింది!

"అట్టయితే మరో యాభయి జేస్కో?"

(తెగేవరకూ లాగితే జారేలా ఉన్నాడు పిచ్చి వెధవ) "అబ్బ ఏమిటండి మీ బేరం. సరేనూ." చిరుకోపంగా అని, క్షణంలో ఫీలింగ్స్ మార్చి, పైటజార్చి దగ్గరగా జరిగి "ఇంకో యాభయ్యే కదండీ!" గోముగా!

అర్థ చంద్రాకారంలో... ఉబ్బెత్తుగా... పల్చటి తెల్లటి జాకెట్ లోనుండి... రక్త ప్రసరణ వేగం హెచ్చింది! మరుక్షణం పాకెట్‌నుండి జాకెట్‌లోకి, కాదు, కాదు వీరువాలోకి మూడు వచ్చనోట్లు ట్రాన్స్‌ఫరయ్యాయి.

అమాంతం బెడ్ మీదకు లాగివేశాడు-ఆమెను.

పదకొండు గంటలు సూచిస్తూంది గడియారం.

ఆవేశంగా ఆక్రమించుకోబోతున్నాడు.

సరిగ్గా అప్పుడే! టక్, టక్! వీధితలుపు శబ్దం అయ్యింది.

అదిరిపడి లేచి నిలబడ్డాడు! ఎవరూ? అనుమానం! భయం!

"ఇష్! చూసొస్తాను." హెచ్చరించింది!

చెదిరిన చీర, తల సవరించుకుని బయటకు వచ్చి వీధి తలుపు కొంచెం తెరిచి తొంగి చూసింది.

మరో విటుడు!.... మెల్లగా మాట్లాడి తలుపేసింది.

ఆశ! మనిషికి శ్వాస! క్షణం ఆలోచించింది. ఫ్లాష్ వెలిగింది! మరుక్షణం ఎక్స్‌ప్రెషన్స్ మార్చి కంగారుగా లోపలికి దూసుకు వచ్చింది.

"ఎవరూ?" ఆమె కంగారుని చూసే సరికి అతనికి ముఖంనిండా చిరుచెమటలు అలుముకున్నాయి.

"పోలీసులు!"

"అయ్యబాబోయ్! ఇప్పుడెట్టా?" భయం బెదురు, వణుకు.

"ఇష్! ఇలా రండి!" పెరటిలోనికి నడిచింది. జారిపోతున్న పంచె చెంగును దోపుకుంటూ కంగారుగా అనుసరించాడు.

అయిదడుగుల ఎత్తున్న పెరటిగోడ అది.

"అవతలివైపు వీధి ఉంది దూకండి!"

అమాంతం దూకబోయి ఆగి వెనక్కు తిరిగి "మరి నా డబ్బులు?" దడ దడ మంటూ ఓగ్గరగా తట్టిన శబ్దం!

"అయ్యో! వచ్చేస్తున్నారు!"

మరిక ఆలస్యం చేయలేదు!

చిరునవ్వులు చిందిస్తూ వచ్చి తలుపు తీసింది. ఆరాటంగా లోపలికి వచ్చాడు క్రొత్త విటుడు.

ఆమెకు చాలా ఆనందంగా ఉంది. అదనంగా మరో మూడు వందలు సంపాయించటం కోసం. అతని అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని చిన్న ఓల్డు-ట్రిక్ "ప్లే" చేసింది. బాంబులా పేలింది ట్రిక్!

మరో పది నిముషాలలో క్రొత్త విటుడిచ్చిన నోట్లను భద్రపరచటానికి, హుషారుగా బీరువాదగ్గిర కెళ్ళిన ఆమె తెప్పమంది.

వెండి గిన్నెలో భద్రపరిచిన సుమారు మూడువేలు పైచిలుకు రొక్కం! రెక్కలొచ్చి ఎగిరి పోయింది.

ఆమె కేక విన్న కొత్త విటుడు ఒక్క గెంతులో ఆమెదగ్గర కొచ్చి "ఏమైంది?" కంగారుగా అడిగాడు తెల్లబోతూ.

పల్లెటూరి వ్యక్తి కళ్ళముందు కదలాడుతుండగా జరిగింది చెప్పలేక మింగలేక. "ఏమీ లేదు" అన్నది ఆమె.

—యల్.కె. రెడ్డి (వల్లభాపురం)